ప్రజాశక్తి
మంగళవారం 6 ఫిబ్రవరి 2024
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

# జగన్‌కు ధనదాహం

టిడిపి, జనసేన జెండాలు ఊపుతూ కార్యకర్తలను ఉత్సాహపరుస్తున్న చంద్రబాబు

- ఉత్తరాంధ్ర వనరులు వూడ్చేశారు
- సొంత ఆస్తులు పెంచుకున్న మంత్రులు బూడి, అమర్
- భారతి సిమెంట్ కంపెనీకి లేటరైట్ తరలింపు
- అధికారంలోకి వస్తే సుజల స్రవంతి పూర్తి
- రా కదలిరా సభలో చంద్రబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, కె.కోటపాడు విలేకరి

ధనదాహంతో జగన్ ఉత్తరాంధ్ర వనరులు వూడ్చేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రశాంతంగా వున్న ఉత్తరాంధ్రలో హింస, కబ్జాలు, అశాంతి పెరిగాయన్నారు. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగుల నియోజకవర్గ పరిధి కె.కోటపాడు మండలం గొండుపాలెంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు అధ్యక్షతన సోమవారం జరిగిన 'రా కదలిరా' సభలో చంద్రబాబు మాట్లాడారు. జగన్ పాలనలో తొమ్మిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెరిగాయని, ఆర్‌టిసి ఛార్జీలు పెంచారని అన్నారు. రుషికొండను అనకొండ చేసి తన ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. బంగారు గనిలాంటి ఉత్తరాంధ్రను దోచుకోవడం తప్ప జగన్‌కు ప్రేమలేదన్నారు. అధికారం లోకి వస్తే చోడవరం సుగర్ ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని పెంచి, రైతులకు మద్దతు ధర కల్పిస్తామని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి 8 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. జలజీవన్ మిగతా 2లో..

సభకు హాజరైన కార్యకర్తలు

క్రీడాభిమానులతో కిక్కిరిసిన మైదానం

# ఉత్సాహం నింపిన టెస్టు

## ఇంగ్లండ్‌పై భారత్ అద్వితీయ గెలుపు

విశాఖలోని ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంలో భారత్ - ఇంగ్లండ్ మధ్య జరిగిన రెండో టెస్టులో భారత్‌నే విజయం వరించింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1గా సమం అయింది. ఇంగ్లండ్ నుంచి సోమవారం కాస్త ప్రతిఘటన ఎదురైనా టీమిండియా కీలక సమయాల్లో వికెట్లు తీసి విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ బౌలర్లు బుమ్రా, అశ్విన్ అదరగొట్టారు. గెలుపుతో స్టేడియంలో సంబరాలు అంబరాన్నంటాయి.

వికెట్ తీసిన ఆనందంలో అశ్విన్

ప్రధాన వార్త మెయిన్‌లో..

## విశాఖలో పెన్షనర్ల నిరసన దీక్ష

వార్త 4లో..

## తహశీల్దార్ హత్య కేసులో.. నిందితుడు అరెస్ట్

వార్త మెయిన్‌లో..

## 22 నుంచి ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు

వార్త మెయిన్‌లో..

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

## రూ.10 వేలు వేతనం ఇవ్వండి

సమస్యలపై మిడ్డే మీల్స్ కార్మికుల ధర్నాలు వార్త 5లో..

భూ లావాదేవీలతో..

# రెవెన్యూకు రియల్ సవాళ్లు !

- గతంలో సర్వేయర్‌ను హతమార్చిన దుండగులు
- తహశీల్దార్ రమణయ్య హత్య కేసుతో భయాందోళనలో ఉద్యోగులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ భూ లావాదేవీలపై రియల్ ఎస్టేట్ కంపెనీలు, రియల్టర్ల పట్టు నానాటికీ పెరుగుతోందని నగర పరిసరాల్లో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలు పట్టిచూపుతున్నాయి. తహశీల్దార్ ఎస్. రమణయ్యను ఇటీవల అత్యంత దారుణంగా ఇనుప రాడ్డుతో ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ కొట్టి హత్య చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన సంగతి తెలిసిందే. సుమారు 15 ఏళ్ల క్రితం గోపాలరావు అనే సర్వేయర్‌ను కూడా విశాఖలో రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేసే బ్రోకర్‌లు అంతా కలిసి హత మార్చినట్లు కలెక్టరేట్‌లోని సర్వే డిపార్టుమెంట్‌లో తాజాగా చర్చ రేగుతోంది. ఈ తరహా హత్యోదంతాలు, దాడులు ఇటీవల కాలంలో విశాఖలో పేట్రేగడంపై అన్ని తరగతుల ప్రజానీకం భయాందోళనలకు గురవు తున్నారు. ప్రభుత్వం ఈ వ్యవహారాలపై సరైన రీతిలో నిఘా పెట్టకపోతే ఈ తరహా ఘటనలు చెలరేగుతాయనడంతో ఎలాంటి సందేహమూ లేదు.

### ఎవరీ మురారీ..?

రియల్ ఎస్టేట్ లావాదేవీలతో 'రెవెన్యూ' వ్యవహారాలకు విశాఖలో గట్టి బంధం ఉందన్నది తాజా హత్యోదంతం విదితం చేస్తోంది. తిలా పాపం తలా పిడికెడు అన్నచందంగా విశాఖ గ్రామీణ ప్రాంతంలోగల రుషికొండ, మధురవాడ, కొమ్మాది ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, గెడ్డలు, బంజరు భూములను ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన టిడిపి, వైసిపి నేతలు కబ్జాలు చేస్తుండడం తెలిసిందే. రెవెన్యూ ఉన్నతాధికారులు సైతం ఈ లావాదేవీల్లో భాగస్వామ్యం అవుతున్నారు. తహశీల్దార్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన మురారీ సుబ్రమణ్యం గంగారావు టిడిపికి చెందిన మాజీ మంత్రి రియల్ ఎస్టేట్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేసేవాడని తాజాగా రెవెన్యూలో చర్చ జరుగుతోంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రధానంగా మిగతా 2లో..

హత్యకు గురైన రమణయ్య (ఫైల్ ఫొటో)

## మొదటి పేజీ తరువాయి..

### జగన్‌కు ధనదాహం

మిషన్‌లో వంద కోట్లు కొట్టేశారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడును ఉద్దేశించి విమర్శించారు. నియోజకవర్గాన్ని బూడిద చేశారని వ్యాఖ్యానించారు. మంత్రి అమర్ సొంత ఆస్తులు పెంచుకున్నారు తప్ప పరిశ్రమలేవీ తేలేకపోయారని అన్నారు. విస్సన్నపేటలో 600 ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. నాతవరంలో లేటరైట్‌ను భారతి సిమెంట్‌కు పంపించకుండా నియంత్రిస్తామన్నారు.

పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సిహెచ్.అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ విశాఖపట్నంలో 125 ఎకరాలు జగన్ తాకట్టుపెట్టాడని అన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌కు రాజకీయ సమాధికట్టాలన్నారు. ఈ సభలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కెఎస్ఎన్ఎస్.రాజు, పీలా గోవింద సత్యనారాయణ, గవిరెడ్డి రామానాయుడు, గండి బాబ్జీ, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, దాడి వీరభద్రరావు, మాడుగుల నియోజకవర్గ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, జనసేన జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి శివదత్తు, రా కదలిరా సభ పరిశీలకులు కరోతి వెంకట నరసింహారావు, టిడిపి నాయకులు చింతకాయల విజయ్, బండారు అప్పలనాయుడు, దాడి రత్నాకర్, జనసేన మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాయపురెడ్డి కృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు రొంగలి మహేష్, నాయకులు డోకల లక్ష్మీ నరసింహమూర్తి, జూరెడ్డి రాము, బండారు నరసింహానాయుడు, కన్నూరు సూర్యనారాయణ, దాడి ఎరుకు నాయుడు పాల్గొన్నారు.

**టిడిపిలో పలువురి చేరిక**

చంద్రబాబు సమక్షంలో పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. వేచలం ఎంపిటిసి రెడ్డి శ్రీలక్ష్మి, కలిగట్ల పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు బొడ్డు జగదీశ్వరరావు, వాకపల్లి ఉపసర్పంచ్ దొగ్గ రమేష్ సహా చిరికి గోవింద్, గొర్లె గోవింద, గొర్రుపాటు సన్యాసినాయుడు చేరిన వారిలో ఉన్నారు. వారి మెడలో టిడిపి కండువా వేసి పార్టీలోకి చంద్రబాబు ఆహ్వానించారు.

### రెవెన్యూకు రియల్ సవాళ్లు !

ఈ భూ కబ్జాల వెనుక భూముల విలువ అమాంతంగా పెరిగిపోవడమే కారణంగా ఉంది. సదరు రియల్టర్‌కు రాజకీయ నాయకుల అండదండలు ఉన్న విషయాన్ని పోలీస్ కమిషనర్‌గానీ, జిల్లా కలెక్టర్‌గానీ బయటపెట్టేందుకు వెనుకాడుతున్నట్లు స్పష్టమవుతోంది.

**ఆయన కొనుగోలు చేసిన 'వివాద స్థలమే' అది...**

టిడిపికి చెందిన మాజీ మంత్రి 2010లో కొనుగోలు చేసిన జ్యూయెల్ పార్కు వద్దగల ఈ స్థలంపై రియల్ ఎస్టేట్ అధిపతుల పట్టు ఉంది. సదరు మాజీ మంత్రికి చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీలోనే మేనేజర్‌గా తాజా హత్యకేసులో నిందితుడైన మురారీ పనిచేసేవాడన్నది స్పష్టంగా తెలుస్తోంది. భూములపై రియల్ ఎస్టేట్ కంపెనీలకు రెవెన్యూతో పెనవేసుకున్న అక్రమ లావాదేవీల బంధాన్ని జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు బద్దలు చేసేలాగ విచారణ జరిపించకపోతే ఇంకెన్నో అఘాయిత్యాలు తప్పవని సామాన్య పౌరులు, మేధావులు ఆవేదన చెందుతున్నారు.

### 11న వేమగిరిలో దళిత సింహ గర్జన

**ప్రజాశక్తి - కలెక్టరేట్ :** రాష్ట్రంలోని దళితులను చైతన్యవంతులను చేయడానికి ఈ నెల 11న రాజమండ్రిలోని వేమగిరిలో 'దళిత సింహ గర్జన' నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ తెలిపారు. సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు సంబంధించిన 27 పథకాలను వైసిపి ప్రభుత్వం తీసివేసిందని ఆరోపించారు. అమ్మ ఒడి పథకానికి జగన్ తూట్లు పొడిచి, విచిత్రంగా దళితుల సబ్‌ప్లాన్ నుంచి అమ్మ ఒడికి నిధులు కేటాయిస్తున్నారన్నారు. జగన్ విధానాల వల్ల దళిత విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఒక్క రూపాయి రుణం ఇవ్వకుండా జగన్ మోసం చేశారని తెలిపారు. దళితులను వైసిపి నుంచి బయటకు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకున్నానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ తరుపునే పోటీ చేస్తానని తెలిపారు. సమావేశంలో దళితసేన రాష్ట్ర అధ్యక్షులు పాల్తేటి పెంటారావు పాల్గొన్నారు.

# కలిసిరాని రా.. కదలిరా సభ

**ఆశావహుల్లో నిరాశ**
**మాడుగుల టిక్కెట్‌పై స్పష్టత ఇవ్వని చంద్రబాబు**
**అవమానపడ్డ పివిజి.కుమార్**
**ఎంపీ టిక్కెట్‌పైనా అంతే...**

**ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, కె.కోటపాడు విలేకరి**

జిల్లాలోని వి.మాడుగుల నియోజకవర్గం గొండుపాలెంలో జరిగిన 'రా కదలిరా' సభ ఆశావహుల్లో నిరాశ మిగిల్చింది. ఈ సభలో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించి, పరిచయం చేస్తారన్న పార్టీ వర్గాల అంచనాలను చంద్రబాబు తలకిందులు చేసి మరింత గందరగోళం సృష్టించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకుడు పైలా ప్రసాదరావు టిక్కెట్ కోసం పోటీపడుతూ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. తాత్కాలికంగా విబేధాలు పక్కనబెట్టి 'రా కదలిరా' సభ ఏర్పాట్లు, నిర్వహణలో ఈ ముగ్గురూ కలిసిపనిచేశారు. సభలో అభ్యర్థిని ప్రకటించి, అస్పష్టతను తొలగిస్తారని పార్టీ శ్రేణులు భావించాయి. కానీ... అందుకు భిన్నంగా బాబు ముగ్గురిలో టిక్కెట్ ఎవరికిచ్చినా, జనసేనాకిచ్చినా మిగిలిన వారందరూ కలిసి గెలిపించాలంటూ ముక్తాయించారు. ఇది పార్టీ నాయకత్వంలోనూ, వారి అనుచరుల్లోనూ తీవ్ర నిరాశ కలిగించింది. మాడుగుల నియోజకవర్గంలో జరిగిన సభకు అధ్యక్ష బాధ్యత ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు అప్పగించారు. సభను నడిపించే బాధ్యత ముగ్గురిలో ఎవరికి అప్పగించినా విభేదాలు బయటపడతాయని చిరంజీవి చేతికి ఇచ్చారు. సభ మర్యాదను పాటించకపోవడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్‌ను అవమానపర్చినట్లయింది. పివిజి.కుమార్, రామానాయుడు, ప్రసాదరావు కుర్చీలకు పరిమితమయ్యారు తప్ప వీరిలో ఎవరికీ సభలో మాట్లాడే అవకాశమివ్వలేదు. ఈ పరిణామాలతో టిక్కెట్ ఎవరికి వస్తుందో తెలీని పరిస్థితి కొనసాగడంతో పాటు వీరి మధ్య విబేధాలు తారాస్థాయికి చేరడానికి కదలిరా సభ వేదికగా మారింది. ఈ ముగ్గురూ ఎవరికి వారు టిక్కెట్ వస్తుందని ఆశపడుతుండగా, జనసేనకు టిక్కెట్ కేటాయించినా కలిసిపనిచేయాలని చంద్రబాబు చెప్పడాన్ని వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదిలావుంటే చంద్రబాబుకు, అయ్యన్న మధ్య పెరుగుతున్న అంతరం బయటపడింది. అనకాపల్లి ఎంపీ టిక్కెట్‌కు తన తనయుడు విజయ్ చేసిన దరఖాస్తు పరిశీలనలో వుందని, టిక్కెట్ ఇస్తే తనను ఆదరించినట్లు తనయుడును ఆదరించాలని సభలో అయ్యన్న చెప్పడం చర్చనీయాంశమైంది. పొత్తులో జనసేనకు అనకాపల్లి ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని, లేకపోతే బైరా ఫౌండేషన్ ఛైర్మన్ దిలీప్ చక్రవర్తికి కేటాయించాలని పవన్ కల్యాణ్, చంద్రబాబు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు సమాచారం బయటకు పొక్కడంతో అయ్యన్న తన తనయుడు ఎంపీగా పోటీచేయడానికి ఆసక్తిగా వున్నట్లు సభలో చెప్పారన్న చర్చ జరుగుతోంది. అయినా చంద్రబాబు తన గంట ప్రసంగంలో అనకాపల్లి ఎంపీ టిక్కెట్ విషయాన్ని ప్రస్తావించకపోవడంతో అయ్యన్న మనస్థాపానికి గురయ్యారు.

వేదికపై ముచ్చటిస్తున్న చంద్రబాబు, అయ్యన్న

# మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని విశాఖ ఎంపీ ఎంవివి. సత్యనారాయణ అన్నారు. సోమవారం ఉదయం ఎంవిపి.కాలనీలోని ఎఎస్.రాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను జగన్ చేపడుతున్నారని వెల్లడించారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం పేద ప్రజలకు అందాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్‌ను, విశాఖ తూర్పులో ఎంవివి.సత్యనారాయణను గెలిపించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, నాయకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, మొల్లి అప్పారావు, ఆళ్ల శివ గణేష్, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, బోని శివరామకృష్ణ, చొక్కర శేఖరరావు, బోండా శ్రీనివాస్, బాషా, పలువార్డుల కార్పొరేటర్లు, ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి.సత్యనారాయణ

**KANAKADURGA FINANCE LIMITED**
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

**బంగారు వేలం ప్రకటన**

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-02-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 3120.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
**కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్**
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
VIZAG AREA CELL NO- 80088 12798

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**I.P.7/2024**

**Between:**
**Sri Anupoju Vara Prasada Rao,**
S/o. Late A. Satyanarayana,
Hindu, aged 40 years,
R/at D.No. 44-25-6,
Railway New Colony,
Near Lakshmi Ganapathi Temple,
Akkayyapalem,
Visakhapatnam-530016
...Petitioner
**And:**
**Akkudalai Murali Mohana Rao** & 4 others ...Respondents

**GENERAL NOTICE**

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.7/2024 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **04-03-2024** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **04-03-2024** either in person or through an Advocate at **10:30 A.M.**

(By Order of the Hon'ble Court)
**S. BALAKRISHNA,**
Advocate
Old Resapuvanipalem,
(Tech Mahindra)
Visakhapatnam,
Cell: 9849098902.

**మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలి జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**I.A. 790/2023 in F.C.O.P. 636/2019**

**బిట్వీన్:**
శ్రీమతి జంపాన పుష్పలత . . . పిటిషనర్
**అండ్:**
జంపాన రామకృష్ణంరాజు . . . రెస్పాండెంట్

**నోటీసు**

**టు:**
**రెస్పాండెంట్ : జంపాన రామకృష్ణంరాజు,** తండ్రి నాగరాజు, హిందు, వయస్సు 44 సం॥లు, R/at D.No. 27-8-318/3, ప్లాటు నెం. 79, స్పెన్సర్స్ ప్రక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం. - 530026.

పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్ గారు మీపై పై పిటిషన్ I.A. 790/2023 in F.C.O.P. 636/2019 నందు Setaside dismissal Order తేది: 04-04-2022, అండర్ ఆర్డర్ IX రూల్ 9 of CPC ప్రకారం పై పిటిషన్ restore చేయమని దాఖలు చేసియున్నారు. సదరు పై పిటిషన్‌లో మీ హాజరు కొరకు **తేది:23-02-2024కీ** వాయిదా అయివున్నది. అదినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో **10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలను తెలియపర్చవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**R.D.BHASKAR RAO**
**K.GOWRI SANKAR RAO**, Advocates,
Visakahpatnam Cell : 9705809353

**మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలి జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**I.A. 789/2023 in F.C.O.P. 636/2019**

**బిట్వీన్:**
శ్రీమతి జంపాన పుష్పలత . . . పిటిషనర్
**అండ్:**
జంపాన రామకృష్ణంరాజు . . . రెస్పాండెంట్

**నోటీసు**

**టు:**
**రెస్పాండెంట్ : జంపాన రామకృష్ణంరాజు,** తండ్రి నాగరాజు, హిందు, వయస్సు 44 సం॥లు, R/at D.No. 27-8-318/3, ప్లాటు నెం. 79, స్పెన్సర్స్ ప్రక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం. - 530026.

పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్ గారు మీపై పై పిటిషన్ I.A. 789/2023 in F.C.O.P. 636/2019 నందు అండర్ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పై పిటిషన్ 270 రోజులు Delayని Condone చేయుమని దాఖలు చేసియున్నారు. సదరు పై పిటిషన్‌లో మీ హాజరు కొరకు **తేది:23-02-2024కీ** వాయిదా అయివున్నది. అదినమున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో **10-30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలను తెలియపర్చవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**R.D.BHASKAR RAO**
**K.GOWRI SANKAR RAO**, Advocates,
Visakahpatnam Cell : 9705809353

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.P. 150/2019 in O.S. 60/2010**

**Between:**
Chukka Ramu ...D.Hr/Plaintiff
**And:**
Dogga Simhachalam & Anr. ...J.Drs/Defendants

**NOTICE**

To,
**JDR-1:Dogga Simhachalam,**
S/o. (Late) Sominaidu, 58 years,
Hindu, R/at. D.No. 20-16-6,
Kanaka Mahalakshmi Nilayam,
Chengalarayudupeta,
Visakhapatnam Presently Plot # 502,
Coastal Homes, Yendada Jn.,
Near Petrol Bunk Backside,
Vivekananda Colony,
Madhurawada, Visakhapatnam.
**JDR-2:Dogga Ganesh,**
S/o.Simhachalam, 25 years,
Hindu, R/at. D.No. 20-16-6,
Kanaka Mahalakshmi Nilayam,
Chengalarayudupeta,
Visakhapatnam. Presently
Plot # 502, Coastal Homes,
Yendada Jn., Near Petrol Bunk
Backside, Vivekananda Colony,
Madhurawada, Visakhapatnam.

Please take notice that the above named D.Hr/Plaintiff filed the above E.P. against you under Order XXI Rule - 37 & 38 of CPC and the matter coming for you Rule-37 notice and stands posted to **23-02-2024,** on that day you personally or through advocate attend before the Honourable Court at **10-30 A.M.,** failing which the Honourable Court will be decides the matter according to law.

**R.SRINU,** Advocate,
Visakhapatnam. Cell: 9490084430

**IN THE HONOURABLE COURT OF THE M-A-C-T-CUM- 4TH ADDITIONAL DISTRICT JUDGE CUM SPECIAL JUDGE FOR S.C. & ST. (POA) JUDGE AT SRIKAKULAM.**
**M.V.O.P. 247 /2022.**

Between: **Rajana Govindarao.** ...Petitioner.
And: **1) Kallepalli Haribabu and 5 others.** ...Respondents.

To,
**R-2: Gonthina Appalaraju,** S/o Mahalaxmi, Bonagi Village, Pedda Gantyada, Gajuwaka, Visakhapatnam District.
**R-3: SRI KRISHNA ASSOCIATES,** Rep., by its proprietor, V.S.Sudarshana Rao, Door No: 57-8-61, F.No.201, Gokul Nagar, Kancharapalem, Visakhapatnam District.

**NOTICE**

To,
Please take this notice in the above matter that the above matter is posted 05-03-2024 for your appearance. You are here by directed to appear before the above court **at 10-30 A.M. on 05-03-2024** in person or thorough advocate with out fail. Otherwise the matter will be decided in your absence.

**// By court order. //**

**CHIGURUPALLI RAMA MOHAN**
**ADVOCATE,**
**SRIKAKULAM TOWN AND DISTRICT (A.P.),**
**CELL: 9440116221.**

# అప్పన్న తెప్పోత్సవానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-సింహాచలం : పుష్య బహుళ అమావాస్య సందర్భంగా కొండ దిగువ వరహా పుష్కరిణిలో ఈనెల 9వ తేదీన నిర్వహించే స్వామివారి తెప్పోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను ఈవో శ్రీనివాసమూర్తి, ఎసిపి ఎ.నరసింహమూర్తి, డిఇఒ సుజాత, ఆలయ ధర్మకర్తలు గంట్ల శ్రీనుబాబు, దినేష్‌రాజు, రాజేశ్వరి, శ్రీదేవివర్మ, రామలక్ష్మి, సువ్వాడ శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, 9వ తేదీన ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కోనేరు వద్ద సంప్రోక్షణ ఉంటుందన్నారు. 4 నుంచి 4:30 మధ్య స్వామివారు కొండపై నుంచి బయలుదేరి మెట్ల మార్గం ద్వారా తొలి పావంచాకు చేరుకుంటారని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి 5:30 వరకు వరాహ పుష్కరిణి వద్ద వేదికపై వైదిక కార్యక్రమంలో దర్శనాలు, అనంతరం హంస వాహనంపై స్వామివారి తెప్పోత్సవం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 8.15 గంటల నుండి సర్వజన మనోరంజనివాహనంపై గ్రామ తిరువీధి, అనంతరం పైడితల్లి అమ్మవారి ఆలయం మీదుగా తొలి పావంచ మార్గం ద్వారా కొండపైకి చేరుకుంటారని ఈవో వివరించారు. అనంతరం వివిధ విభాగాల సిబ్బందితో ఏర్పాట్లపై ఈవో చర్చించారు. గజ ఈతగాళ్ల ఏర్పాటు, హంసవాహనం అలంకరణ, ప్రత్యేక పుష్పాలంకరణ, ఉద్యానవన మండపం, తొలి పావంచ పుష్పాలంకరణ, విద్యుత్, మంచినీరు, శానిటరీ ఏర్పాట్లుపై చర్చించారు. ఈ సమావేశంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు, ఎఇఒలు భ్రమరాంబ, నర్సింగరావు, పర్యవేక్షణ అధికారులు రమణ, ఎఇ బాబ్జి, పిఆర్ఒ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెప్పోత్సవానికి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

# ఆస్పత్రులను సందర్శించిన ఎన్ఎబిహెచ్ కమిటీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ (ఎన్ఎబిహెచ్) సభ్యులు ఎస్‌కె.సమీం, వివిఎ.చిదంబర సందర్శించారు. ఆస్పత్రి మొత్తం పరిశీలించి, రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు సంబంధించిన రికార్డులు, మందుల రికార్డులను పరిశీలించారు. సేవలు బాగున్నాయని కితాబిచ్చారు. ఈ సందర్భంగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ, ఎన్ఎబిహెచ్ కోసం ఆస్పత్రి సిబ్బంది ఎంతో శ్రమించారన్నారు. మొదటి సందర్శనలోనే కమిటీ సభ్యుల నుంచి కితాబు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికోసం శ్రమించిన వైద్యులను, సిబ్బందిని ఆయన అభినందించారు.

ఆనందపురం : వేములవలస సచివాలయం పరిధిలోగల వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ రక్షణ శాఖ కళాశాల నుంచి 15 మంది డిఫెన్స్ అధికారులు ఎంకె ఎవిఎస్, వివిఎం, ఎన్‌డిసి, సీనియర్ డైరెక్టర్ స్టాఫ్ ఆధ్వర్యాన సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది విధులను, ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సూర్యకుమారి, స్థానిక నాయకులు కోరాడ రాంబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమావతి, డాక్టర్ షహనాజ్ సాదియా, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ఆరోగ్య విస్తరణాధికారి నాగభూషణరావు, డిపిఎం ఒ.భీమేశ్వరరావు, సిహెచ్ఒ గంట సూర్యకళ, ఎ.కల్పన, మానస, స్వర్ణలత, యశ్వంత్, ఎఎన్ఎం, మంగవేణి, ఉమా, గంగాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యనారాయణరాజుకు బెస్ట్ ప్రొడ్యూసర్ అవార్డు

ప్రజాశక్తి -పద్మనాభం : ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఆదివారం తిరుపతిలో నిర్వహించిన ఇంటర్ నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు పురస్కారాల ప్రదానోత్సవంలో మండలంలోని పాండ్రంగి గ్రామానికి చెందిన రాజా సాగి సత్యనారాయణ రాజుకు బెస్ట్ బయోపిక్ అవార్డు లభించింది. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను, ఆయన జీవితంలో జరిగిన సంఘటనలను వాస్తవాలకు దగ్గరగా "ఒక్కడే వీరుడు-అల్లూరి సీతారామరాజు" చిత్రాన్ని నిర్మించారు. దీనికి బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డును అందుకున్నారు. సందర్భంగా సత్యనారాయణరాజుకు సీతారామరాజు సేవా కమిటీ, ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఎంఎఆర్ క్రికెట్ టోర్నీ విజేత మిందివానిపాలెం

టోర్నీ కప్ అందుకున్న విజేతలు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని ఎంఎఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో మిందివానిపాలెం జట్టు విజేతగా నిలిచింది. తర్లువాడ జట్టు ద్వితీయ స్థానంలోను, కోరాడ జట్టు తృతీయ స్థానంలోనూ నిలిచాయి. మజ్జి అప్పారావు జ్ఞాపకార్థం ఎమ్‌విఆర్ బ్రదర్స్ జనవరి 24న ప్రారంభించిన ఈ టోర్నమెంట్లో 44 జట్లు పాల్గొన్నాయి. ఛాంపియన్‌గా నిలిచిన మిందివానిపాలెం జట్టుకు రూ.25 వేలు, ట్రోఫీని, రన్నర్స్‌గా నిలిచిన తర్లువాడ జట్టుకు రూ.15 వేలు, కోరాడ జట్టుకు రూ.10 వేలును ఈ నెల 9వ తేదీన మజ్జి అప్పారావు వర్ధంతి సందర్భంగా ఎంపిపి డాక్టర్ మజ్జి శారదా ప్రియాంక, మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ద్వారా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పిచ్‌పై ప్రశంసలు : గోపీనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి -పిఎం పాలెం : వైజాగ్ స్టేడియంలో పిచ్ పర్ఫెక్ట్ పట్ల ఇంగ్లాండ్ జట్టు, బిసిసిఐ అధికారులు, భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ ప్రశంసించినట్లు ఎసిఎ కార్యదర్శి ఎస్‌ఆర్.గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. భారత్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి క్రికెట్ వేదికగా స్టేడియంలో అన్ని రకాల వసతులు ఉన్నందున రాబోయే రోజుల్లో అనేక అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వడానికి బిసిసిఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. ప్రపంచ స్థాయి హోదాకు పేరుగాంచిన వైజాగ్ నగరంలో టెస్ట్ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు వచ్చినట్లు తెలిపారు. ఆతిథ్యం, ఏర్పాట్లపై ఇంగ్లాండ్‌కు చెందిన పలువురు పర్యాటకులు, క్రీడాభిమానులు ప్రశంసించారని చెప్పారు. వైజాగ్ స్టేడియంలో 2016 నవంబర్‌లో భారత్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్, 2019 అక్టోబర్‌లో భారత్- దక్షిణ ఆఫ్రికా మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లోనూ, ఈ నెల 2వ తేదీ నుంచి భారత్- ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించిందని తెలిపారు.

## స్పందనకు అర్జీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో జెడ్సీ జి.శైలజవల్లికి 6 అర్జీలు అందాయి. పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి చెరొకటి, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 3 అర్జీలు అందాయి. సంబంధిత అర్జీలను తదుపరి చర్యల నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు జోనల్ కమిషనర్ శైలజవల్లి తెలిపారు.

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి జోన్-8 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనకు 8 అర్జీలు వచ్చాయని జోనల్ కమిషనర్ కె.హేమావతి తెలిపారు. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 2, ప్రజారోగ్యం -2, ఇంజినీరింగ్-3, యుజిడికి సంబంధించి ఒక వినతి అందినట్లు పేర్కొన్నారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ తెలిపారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, అన్నవరం పంచాయతీ పరిధిలో 30 మంది స్టార్ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులకు వైసిపి నాయకులు మేరుగు ఎల్లాజీ సోమవారం రూ.18 వేలు విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు వి.ఆదినారాయణ, సిహెచ్.ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌టిఎస్ బాధితుల సమస్యపై వినతి

ప్రజాశక్తి-సింహాచలం : బిఆర్‌టిఎస్ బాధితుల సమస్యపై సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ బాధితులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, సుమారు నాలుగు నెలల నుంచి బిఆర్‌టిఎస్ బాధితులతో రాష్ట్ర ప్రభుత్వం విభజించు పాలించు ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. 267 మంది బాధితుల్లో 37 మందికి రూ.35 వేలు చొప్పున, 230 మందికి రూ.12 వేలు చొప్పున టిడిఆర్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు. అందరికీ ఒకే విధంగా ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

## పంటల పరిశీలన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో వేసిన ఎనిమిది రకాల పంటలను పద్మనాభం మండల వ్యవసాయ శాఖాధికారి ఎంవి.చలం సోమవారం పరిశీలించారు. కృష్ణాపురం గ్రామంలో రాగి, వరి పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలను పరిశీలించి కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు మందును రైతులకు వివరించారు. ప్రస్తుతం వరి, వేరుశనగ, పెసర, మినుము, రాగి పంటలు ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతులు రైతు భరోసా కేంద్రాల్లోనే మందులు కొనుగోలు చేయాలని సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో 670 ఎకరాల్లో మొక్కజొన్న, 150 ఎకరాల్లో రాగి, 130 ఎకరాల్లో మినుములు, 40 ఎకరాల్లో పెసలు, 118 ఎకరాల్లో వరి, 25 ఎకరాల్లో నువ్వు పంట, ఎనిమిది ఎకరాల్లో ఉలవలు, నాలుగెకరాల్లో వేరుశనగ పంట సాగవుతోందని తెలిపారు.



రాగి నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

## నేరాలు ఘోరాలు

### రెండు బైక్‌లు ఢీకొని ఒకరు మృతి

#### ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి - ఆరిలోవ : గీతం యూనివర్సిటీ నుంచి ఎండాడ వైపు వచ్చే రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ సిఐ ప్రసాదరావు కథనం ప్రకారం... దాబాగార్డెన్‌కు చెందిన మడాల శ్యామసుందర్ (21), హర్షవర్ధన్‌రెడ్డి(21) గీతం కాలేజీలో బిటెక్ (సిఎస్ఇ) మూడో ఏడాది చదువుతున్నారు. ఆదివారం రాత్రి ఇద్దరూ బైక్‌పై గీతం కాలేజీ నుంచి ఎండాడ వైపు రోడ్డులో వస్తున్నారు. అదే రహదారిలో మరో బైక్‌పై ఎదురుగా చింతల నాగ ప్రణవ్ రెడ్డి (24) వస్తున్నారు. ఎదురెదురుగా వస్తున్న ఈ రెండు బైక్‌లు బలంగా ఢీకొన్నాయి. దీనితో నాగప్రణవ్‌రెడ్డి కాలు విరిగి పోయి, తలకు బలంగా గాయాలై మృతి చెందాడు. రాజమండ్రికి చెందిన నాగ ప్రణవ్ రెడ్డి గీతం హాస్టల్లో ఉంటూ గీతం యూనివర్సిటీలో ఎంబిఎ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మరో బైక్‌పై వస్తున్న శ్యామసుందర్, హర్షవర్ధన్‌రెడ్డిలకు బలంగా గాయాలు కావడంతో ఒకరు ఓమ్నీ ఆర్‌కెలో, మరొకరు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సిఐ ప్రసాదరావు, ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేన్సర్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మధురవాడ : కేన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రి, బయోఇన్‌ఫర్‌మేటిక్స్ విభాగం ఆధ్వర్యాన సోమవారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై కేన్సర్‌కు కారణాలు, చికిత్స విధానాలను వివరించారు. మహిళలలో రొమ్ముకేన్సర్‌కు గల కారణాలను తెలియజేశారు. కేన్సర్ పరిశోధనలకు ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాన్ని తెలియజేశారు. ప్రతి సంవత్సరం సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్న విధంగానే కేన్సర్‌కు సంబంధించిన పరీక్షలకు వైద్యులను సంప్రదించాలని సూచించారు. తద్వారా ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను గుర్తించి చికిత్స అందించవచ్చన్నారు. కేన్సర్ చికిత్సలో రోగిపై ఒత్తిడిలేని విధంగా అధునాతన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

బయోకెమిస్ట్రి, బయోఇన్‌ఫర్‌మేటిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.విజయరేఖ మాట్లాడుతూ శరీరంలో కేన్సర్ వ్యాప్తికి జన్యుపరమైన అంశాలు, వ్యాధి నిరోధక శక్తిపై ప్రభావాన్ని వివరించారు. దాదాపు 15 రకాల కేన్సర్లపై పరిశోధనలు జరుగుతున్నాయని భవిష్యత్తులో చికిత్స పూర్తిగా కేన్సర్‌ను దూరం చేయగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, కన్వీనర్ ప్రొఫెసర్ ఎమ్.రామారావు, నిర్వహక కార్యదర్శి డాక్టర్ పి.శాంతిలత తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

**గీతం దంత కళాశాల అవగాహన ర్యాలీ**

గీతం దంత కళాశాల, ఆసుపత్రి ఆధ్వర్యాన కేన్సర్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. దాదాపు 250 మంది గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్న ఈ ర్యాలీలో దంత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్.రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అజిత్, సీనియర్ వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సత్యభూషన్, డాక్టర్ మనీష్, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎన్ఎం హైస్కూల్‌ను సందర్శించిన 'లిప్'

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక జివిఎంసి హైస్కూల్‌ను లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం (లిప్) బృందం సోమవారం సందర్శించింది. స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ లిప్ టీమ్ అధ్యక్షునిగా ఉన్నారు. ఇతనితో పాటు డైట్ అధ్యాపకులు జి.రవి పాల్గొన్నారు. పలు పాఠ్యాంశాల్లోని ప్రశ్నలను అడిగి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. హెచ్ఎం కు, ఉపాధ్యాయులకు పలు అంశాలపై సూచనలు చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపల్ సుధాకర్

# పెన్షనర్ల నిరసన దీక్ష

ప్రజాశక్తి -కరాస: కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఎపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మర్రిపాలెం రీజనల్ పిఎఫ్ ఆఫీస్ వద్ద రిలే నిరసన దీక్షను సోమవారం ప్రారంభించారు. సోమవారం దీక్షలో హిందుస్థాన్ షిప్ యార్డ్ పెన్షనర్లు కూర్చున్నారు. ఈ దీక్షనుద్దేశించి అసోసియేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ, 2008 సంవత్సరం నుంచి ఏటా ఢిల్లీలో ధర్నాలు చేస్తూ వినతి పత్రాలు అందజేసినప్పటికీ, పార్లమెంట్‌లో ఎంపీలు ప్రశ్నించినప్పటికీ పభుత్వంలో చలనం లేదన్నారు. ఇపిఎఫ్ 95 పెన్షనర్లు అతి తక్కువ పెన్షన్‌తో, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ కనీస వైద్య సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కనీస పెన్షన్ రూ.9 వేలతో పాటు డిఎ అనుసంధానం చేయాలని, భార్యాభర్తలకు వైద్య సదుపాయం కల్పించాలని, హయ్యర్ పెన్షన్ ఆప్షన్ అందరికీ వర్తింపజేయాలని, రైల్వే రాయితీని పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. షిప్‌యార్డు ఉద్యోగులకు, పిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, కోర్టులో ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని నినదించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బాబూరావు, బిటి.మూర్తి, అప్పలరాజు, టి.భాస్కరరావు, కెపి.కుమార్, షిప్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

## నేడు ఏయూలో నిక్ వుజిసిక్ ప్రసంగం

ప్రజాశక్తి-విశాఖపట్నం: ప్రపంచాన్ని తమ స్ఫూర్తిదాయక ప్రసంగాలతో సంభ్రమాశ్చర్యానికి గురిచేస్తూ యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ నిక్ ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో యువతను ఉద్దేశించి ప్రసంగిస్తారు. చేతులు కాళ్లు లేకుండా జన్మించిన నిక్ తన తల్లిదండ్రులు అందించిన ప్రోత్సాహంతో ఒక్కోమెట్టు ఎక్కారు. ఒక మంచి వక్తగా కూడా ఆయన పేరుతెచ్చుకున్నాడు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యువతతో పాటు దేశం నలుమూలల నుంచి సుమారు 50 వేల మందికిపైగా యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనావేస్తూ, నిర్వహణపై ఏయూ వీసీ ఆచార్య పివిజివి.ప్రసాదరెడ్డి సోమవారం సమీక్ష జరిపారు. నిక్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి యువతకు ఉచిత అవకాశం కల్పిస్తున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తెలిపారు.

ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తున్న కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు

## ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 40వ వార్డు పరిధి ఎకెసి.కాలనీలో సోమవారం కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యాన నూతన ఆరోగ్యశ్రీ కార్డులను సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇంతవరకు రూ.5 లక్షల పరిమితితో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డుల స్థానంలో రూ.25 లక్షలకు పెంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొత్త కార్డులను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, యుపిహెచ్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కెకె.రాజు

## అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 50వ వార్డు పరిధి మురళీనగర్, మాధవదార, వంశీనగర్, నరసింహనగర్ ప్రాంతాల్లో రూ.96.06 లక్షలతో 6వేలు రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్లను వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మాస్టర్, అమర్‌రెడ్డి, బగాతి విజయ్, పైడి శ్రీను, పైడి ప్రతాప్, రామ్‌గోపాల్, రామచంద్రరావు, ఎం.లక్ష్మీ, సరస, సుమతి, నారాయణస్వామి, రఘు, స్వామి, సురేష్, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**సామాజిక భవనం శ్లాబ్ పనులు ప్రారంభం**

జివిఎంసి 50వ వార్డు పరిధి మాధవదారలో మాధవ యువజన సమాజం నూతన భవనం మొదటి శ్లాబ్ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్‌తో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, సామాజిక భవనం పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు అన్ని విధాలా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు మాస్టర్, అమర్ రెడ్డి, బగాతి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పైడిమాంబ గుడికి బీరువా అందజేత

ప్రజాశక్తి -గాజువాక : అగనంపూడి సమీపంలోని పైడిమాంబ గుడికి యాత, శెట్టిబలిజ, గౌడ, ఈడిగ, శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండిబోయిన అప్పారావు, ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్, హైకోర్టు న్యాయవాది అండి బోయిన లక్ష్మి, మల్లుల సూర్యనారాయణ, సుక్క ఈశ్వరరావు సోమవారం గుడి కమిటీ సభ్యులకు బీరువాను అందజేశారు. ఈ సందర్భంగా అండిబోయిన అప్పారావు మాట్లాడుతూ, గుడి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి వస్తువులు భద్రపరచుకొనుటకు బీరువా కావాలని కమిటీ సభ్యులు అడగడంతో అందజేసినట్లు తెలిపారు.

# 49వ రోజుకు న్యాయవాదుల దీక్షలు

దీక్షలో కూర్చున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-లీగల్ : భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 49వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో సోమవారం సీనియర్ న్యాయవాదులు కందాల శ్రీనివాసరావు, ఎం.మాధవరావు, బివి రామాంజనేయరావు, డి.రమేష్, యుఎస్‌ఆర్.రాజు, జూనియర్ న్యాయవాదులు కూర్చున్నారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా, ప్రజా వ్యతిరేకంగా ఉన్న ఈ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ముక్తకంఠంతో న్యాయవాదులు కోరుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఈ పోరాటానికి ప్రజలు మద్దతు తెలియజేయాలని కందాల శ్రీనివాసరావు కోరారు. ఈ చట్టం రద్దయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

# ఇళ్లు అప్పగించకుండానే వాయిదాలా?

## 'టిడ్కో' లబ్ధిదారుల ఆవేదన

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి జోన్-8 పరిధిలో టిడ్కో ఇళ్లను అప్పగించకుండానే బ్యాంకు అధికారులు వాయిదాలు చెల్లించాలని మెసేజ్‌లు పంపుతున్నారని లబ్ధిదారులు సోమవారం జోనల్ కమిషనర్ కె.హేమావతి వద్ద ఆవేదన వ్యక్తంచేశారు. అకౌంట్‌లో తమకు ఉన్న మొత్తాలను వాయిదాల రూపంలో జమ చేసుకుంటున్నారని వివరించారు. దీనిపై జోనల్ కమిషనర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడారు.

జోన్-8 కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న టిడ్కో లబ్ధిదారులు

# అమర్‌నాథ్ అవినీతి ఆస్తులు రూ.500 కోట్లు

## జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ రూ.500 కోట్లు అవినీతి ఆస్తులు కూడబెట్టారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. పౌరగ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకొచ్చిన సందర్భం లేదన్నారు. ఉన్న పరిశ్రమలు వెళ్లిపోయాయని తెలిపారు. అమర్‌నాథ్ అవినీతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తెలియడంతో టికెట్ రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. అమర్‌నాథ్ బినామీలుగా ఉన్న బొడ్డేటి ప్రసాద, చిన్న శీను, చిక్కాల రామారావు గంగవరం పోర్టు స్క్రాప్‌లో రూ.200 కోట్లు అవినీతి చేశారని, భోగాపురం ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్‌లో రూ.300 కోట్లు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలోనే అత్యంత అవినీతిపరుడు గుడివాడ అమర్‌నాథ్ అని, సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అమర్‌నాథ్ అవినీతిపై జనసేన న్యాయపోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ పోటీల్లో గీతం జట్టు ప్రతిభ

ప్రజాశక్తి-మధురవాడ : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యాన ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చెన్నైలోని తమిళనాడు డాక్టర్ అంబేద్కర్ న్యాయవిశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు ప్రతిభ కనబరిచి అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైందని క్రీడా విభాగం డైరెక్టర్ డాక్టర్ యు.విజయకుమార్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. జట్టు మేనేజర్‌గా గీతం టేబుల్ టెన్నిస్ కోచ్ వై.ఆసిష్‌పాల్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు. గీతం జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ హల్దర్ వ్యవహరిస్తారని, సభ్యులుగా కుశాల్‌దాస్, ప్రణవ్ రమేష్ కుమార్, ధ్రువ్ ఓజా, టి.సూర్యతేజ ఎంపికయ్యారని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీన మొదటి పోటీ పంజాబ్ విశ్వవిద్యాలయం జట్టుతో గీతం జట్టు తలపడనున్నదని తెలిపారు.

## వెంకటాపురంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పరిధి వెంకటాపురం మూడు గుళ్ల వద్ద తెలుగుదేశం, జనసేన ఆధ్వర్యాన ఎన్‌టిఆర్ సేవా సమితి, ఎంవివిఎస్ మూర్తి ట్రస్ట్, గీతం కాలేజీ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు కుమారుడు టిడిపి యువనేత మౌర్య సింహ ముఖ్య అతిథిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన రోగులకు గీతం వైద్య కళాశాల వైద్యులు సేవలందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు బొడ్డేటి విజయ్, నందవరపు సోములు, కంపర ఆనంద్, యల్లపు కనకరాజు, ఎస్.పైడిరాజు, దాడి సురేష్, ఎన్.రామారావు, చింతాడ పద్మ, టి.రాజేష్, బి.మణికంఠ, పి.సురేష్ పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న బెహరా భాస్కరరావు

## 91వ వార్డుకు స్వచ్ఛత సిఇఒ సేవా అవార్డు

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 91వ వార్డుకు స్వచ్ఛత సిఇఒ సేవా ద్వితీయ అవార్డు వరించింది. ఈ సందర్భంగా వార్డు జివిఎంసి అధికారులను సిబ్బందిని కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు సత్కరించారు. అవార్డు కింద వార్డు అభివృద్ధి కోసం ప్రకటించిన రెండవ బహుమతి రూ.10 లక్షల చెక్కును విడుదల చేశారు. జోన్-8 ఎఎంహెచ్‌ఒ డాక్టర్ కృష్ణంరాజును, 91వ వార్డు శానిటేషన్ సూపర్‌వైజర్ కెవి.రమణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సన్యాసిరావును, సచివాలయ కార్యదర్శులు, అవుట్ సోర్సింగ్ సూపర్‌వైజర్లను సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్లె అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ, ఊటపల్లి గోవిందు, కంపర కోటేశ్వరరావు, కంపర సత్తిబాబు, నీలాపు శ్రీనివాస్‌రెడ్డి, దేరెడ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థపై చర్చాగోష్టి

ప్రజాశక్తి-సీతమ్మధార : నాన్ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యాన పౌర గ్రంథాలయంలో సోమవారం 'ప్రగతి బాటలో రాష్ట్ర విద్య వ్యవస్థ' అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) పూర్వ వీసీ ఆచార్య హెచ్.లజపతిరాయ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల స్థాయి నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఆదికవి నన్నయ మాజీ వీసీ ఆచార్య ఎం.జగన్నాధరావు మాట్లాడుతూ, పాఠశాలలో డిజిటల్ బోధన, కంటెంట్ అందించడం, మధ్యాహ్న భోజనం ఫలితంగా డ్రాపౌట్స్ తగ్గించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీరామమూర్తి, ఏయూ విద్యావిభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు, ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు పి.విశ్వనాథం, సి.హెచ్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలపై ధర్నాలు

ప్రజాశక్తి-అనకాపల్లి

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో మిడ్డేమీల్స్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిడ్డేమీల్స్ పథకం లక్ష్యాలకి విరుద్ధంగా దానిని నీరుగారుస్తున్నాయని విమర్శించారు. 23 ఏళ్లగా మిడ్డేమీల్స్ కార్మికుల చేత ప్రభుత్వాలు వెట్టిచాకిరీ చేయిస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే రూ.10 వేలు వేతనం ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి నేటికీ ఆ హామీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా రూ.10వేలు వేతనం చెల్లించాలని ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చెయ్యాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు విద్యార్థికి రూ.20 చొప్పున పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురయ్యే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదని, మంచినీరు, వంటషెడ్, గ్యాస్టవ్ కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమం యూనియన్ జిల్లా నాయకులు శ్రీదేవి, ఎస్‌కే.బీబి, బి,ఉమా, ఎస్.అమ్మాజి, గౌరీ, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

**విశాఖ కలెక్టరేట్ :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మంగశ్రీ డిమాండ్ చేశారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 12 నెలలకూ వేతనాలు ఇవ్వాలన్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు పి.మణి, జిల్లా నాయకులు కె.వెంకటలక్ష్మి, డి.రాము, పి.వెంకటలక్ష్మి, డి.వరలక్ష్మి పాల్గొన్నారు. వారి పోరాటానికి సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మద్దతు తెలిపారు.

# బాలికలకు 18 ఏళ్లు నిండాకే పెళ్లి చేయాలి

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

**ప్రజాశక్తి- అనకాపల్లి :** బాలికలను బాలురులతో సమానంగా చదివించాలని, వారికి 18 సంవత్సరాలు నిండిన తరువాతే పెళ్లి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అన్నారు. "బాల్యవివాహాల నిషేధం", "బేటి పడావో బేటి బచావో" పోస్టర్లను సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల సంరక్షణకు విద్యాభివృద్ధికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగుతున్నట్లయితే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ విషయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడపిల్లల విషయంలో సమాజం దృక్పథాన్ని మార్చే విధంగా పోస్టర్ల ద్వారా అందరికీ అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు నిర్వహించిన వారికి, వారిని ప్రోత్సహించిన వారికి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ విషయమై జిల్లాలోని పాఠశాలలు కేజీబీవీలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డిఆర్ఓ బి.దయానిధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్, డ్వామా పిడి ఈ.సందీప్, డిఆర్‌డిఎ పిడి శచీదేవి పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జెసి జాహ్నవి, డిఆర్ఓ దయానిధి, డిఎంహెచ్ఓ హేమంత్ తదితరులు

# మెగా డిఎస్‌సి విడుదల చేయాలని నిరసన

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు

ప్రజాశక్తి -అనకాపల్లి

డిఎస్‌సి పోస్టులు 25వేలుకు పెంచాలని, మెగా డిఎస్సీ విడుదల చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యాన సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతర కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతకాయల శివాజీ మాట్లాడుతూ మెగా డిఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారని, దీనిపై వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాజా ప్రకటనతో నిరాశపర్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, విద్యా అనుబంధ రంగాల పోస్టులన్నీ భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10లక్షల పైగా నిరుద్యోగులు బిఈడి, టిటిసి పూర్తి చేసి అప్పులు చేసుకొని కోచింగ్ తీసుకుంటూ డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేని విధంగా ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డిఎస్సీ కూడా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా యువజన సంఘాలు, నిరుద్యోగ యువత పోరాడిన ఫలితంగా కంటి తుడుపు చర్యగా 6,100 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. అన్ని జిల్లాలు, కేటగిరీలను సమగ్రంగా రూపొందించలేదని, ప్రకటించిన డిఎస్సీలో కూడా అనేక నిబంధనలు పెట్టారని తెలిపారు. ఎప్పుడో రద్దు చేసిన అప్రెంటిస్ విధానాన్ని పున:ప్రవేశపెట్టి రెండేళ్ళు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. మెగా డిఎస్సీ ప్రకటించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు కార్తిక్, హేమంత్, నాయుడు, ప్రసాద్, ప్రవీణ్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో ఉన్న సోమునాయుడు

## డివైఎఫ్ఐ నేత పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం

**అచ్యుతాపురం :** మెగా డిఎస్‌సి కోసం విజయనగరంలో తలపెట్టిన ధర్నా నేపథ్యంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సోమునాయుడును సోమవారం పోలీసులు ముందస్తుగా నిర్బంధించారు. సోమునాయుడును ఇంటి నుంచి స్టేషన్కు తీసుకువెళ్లి ఒంటిగంట వరకు ఉంచారు. తను విజయనగరం వెళ్లనని, కేవలం అనకాపల్లి కలెక్టరేట్‌కు మాత్రమే వెళ్తానని చెప్పిన పోలీసులు విడిచిపెట్టలేదు. ఈ సందర్భంగా సోమునాయుడు మాట్లాడుతూ 10 లక్షల మంది నిరుద్యోగులు ఉపాధ్యాయ పోస్టుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారని, కాని ప్రభుత్వం కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం దారుణమన్నారు. రానున్న ఎన్నికలలో యువత ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

## తహశీల్దార్‌గా చలమయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- సబ్బవరం

సబ్బవరం మండల తహశీల్దార్‌గా జె.చలమయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. చలమయ్య ఎన్నికల ప్రక్రియలో భాగం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి నుండి బదిలీపై సబ్బవరం వచ్చారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ బి. సత్యనారాయణ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లారు.

తహశీల్దారు చలమయ్య

### పద్మనాభం తహశీల్దార్‌గా బంగారురాజు

**ప్రజాశక్తి- పద్మనాభం :** పద్మనాభం తహశీల్దార్‌గా చింత బంగారురాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకు విజయనగరం జిల్లా భోగాపురం మండలం తహశీల్దార్‌గా పనిచేశారు.

గృహ నిర్బంధంలో ఉన్న ఎరుకునాయుడు

## చౌడువాడ సర్పంచ్ గృహ నిర్బంధం

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** తమ డిమాండ్ల సాధన కోసం సర్పంచ్‌లు నేడు మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి, చౌడువాడ గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడును సోమవారం పొద్దు పోయాక పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎరుకు నాయుడు మాట్లాడుతూ ఇటువంటి నిర్బంధాలు చేయడం ప్రభుత్వానికి తగదన్నారు.

## ఆసరా సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కశింకోట

కసింకోట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జరుగు ఆసరా సదస్సును జయప్రదం చేయాలని కశింకోట ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సుకు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు, కన్వీనర్లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు హాజరు కావాలని కోరారు.

## ఖజానా కార్యాలయ అధికారులకు సత్కారం

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి జిల్లా ఖజానాధికారి విఎల్ సుభాషిణి ఆధ్వర్యంలో అనకాపల్లి సబ్ ట్రెజరీ ఆఫీస్ సీనియర్ అకౌంటెంట్ సలీం సయ్యద్, జిల్లా ఖజానా కార్యాలయం జూనియర్ అకౌంటెంట్ టి సాయి అఖిలేష్‌లను సోమవారం కార్యాలయంలో సత్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వీరు కలెక్టర్ చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్లను అందజేస్తున్న సంగతి తెలిసిందే. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం అనకాపల్లి శాఖ వడ్డాది జగన్నాథరావు (అధ్యక్షులు), బిఎల్ఎన్ శర్మ (కార్యదర్శి), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల సంఘం అనకాపల్లి శాఖ గౌరవ అధ్యక్షులు కె సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎస్ బాబురావు, ఎ.సన్యాసిరావు, ఎమ్ వరలక్ష్మి, జి వి ఎస్ ఆర్ శేషగిరిరావు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న దృశ్యం

పించను అందజేస్తున్న దృశ్యం

## వికలాంగులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం పట్టణంలోని ఎడ్లవీధి సచివాలయం-3 , ఇందిరా కాలనీలో ఒకే ఇంట్లో ముగ్గురు అంగవైకల్యం గలవారికి సోమవారం పింఛన్లు అందించారు. ఎలక అప్పలర్సమ్మ పిల్లలు ఎలక నాగలక్ష్మి, ఎలకదేవి, ఎలక జానకి రాము అంగవైకల్యంతో బాధపడుతున్నారు. వారు ఎన్నో ఏళ్లగా పింఛన్ కోసం దరఖాస్తులు చేసుకున్న సరైన పత్రాలు లేకపోవడంతో పింఛన్లు అందకుండా పోయాయి. స్థానిక నాయకులు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవ తీసుకొని అన్ని పత్రాలు కల్పించి పింఛన్లు మంజూరు చేయించారు. దీంతో లబ్ధిదారులు ఆనందనం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు చొరవతో తమకు పింఛన్లు దక్కాయని, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి నుకాలమ్మ శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూబాబు, ఎంపీటీసీ పొట్నూరు అరుణ, వార్డు మెంబర్ పొట్నూరు లక్ష్మి అప్పారావు, చినం నాగరాజు, నర్సింగరావు , సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మధు పాల్గొన్నారు.

ఎరువులు అందజేస్తున్న సర్పంచ్ నూకరాజు తదితరులు

## రైతులకు సబ్సిడీపై ఎరువుల పంపిణీ

ప్రజాశక్తి- మునగపాక

మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో సోమవారం రైతులకు సబ్సిడీపై ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ వైసిపి పాలనలో రైతులకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు చేసినట్లు చెప్పారు. సంవత్సరానికి రెండు విడతలుగా రైతు భరోసా అందజేసి రైతు పక్షపాతిగా నిలబడ్డారన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ తులసి, ఆర్‌బికె కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి -రాంబిల్లి

మండలంలోని లాలంకోడూరు శివారు ఎరకన్నపాలెం గ్రామానికి చెందిన లాలం సత్తిబాబు కంపెనీలో పనిచేస్తూ చేతి వేళ్ళు కట్ కాగా, ఆ వ్యక్తికి, లాలం కోడూరు గ్రామానికి చెందిన లాలం రాజు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు జనసేన మండల ఉపాధ్యక్షుడు కసిరెడ్డి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధితులకు జనసేన పార్టీ ఎప్పుడు తోడుగా ఉంటుందని సర్వేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

# టిడిపి బహిరంగ సభ విజయవంతం

బహిరంగ సభలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని గొండుపాలెం గ్రామంలో రా.. కదలిరా పేరుతో సోమవారం నిర్వహించిన బహిరంగ సభ విజయవంతమైంది. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సభకు ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో జనం రావడంపై టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పర్యవేక్షణలో మాడుగుల నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పివిజి.కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు ఆధ్వర్యాన పార్టీ శ్రేణులు మూడు రోజుల పాటు పడిన కష్టానికి ఫలితం లభించిందని ఆ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. అధిక సంఖ్యలో జనం రావడంతో గొండుపాలెం, నుంచి చౌడువాడ వైపు, ఇటు కె.కోటపాడు వైపు ట్రాఫిక్ నిలిచిపోయింది. సభా ప్రాంగణం ఉదయం 11 గంటల వరకు ఖాళీగా ఉండటంతో ఒక దశలో టిడిపి నాయకులు ఆందోళన చెందారు. ఒక్కసారిగా జనం రావడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. సభ విజయవంతంపై పివిజి.కుమార్, గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి కరుతుల వెంకటనరసింహాను చంద్రబాబు అభినందించారు.

**గోపాల మిత్రుల సమస్యలపై చంద్రబాబుకు వినతి**

**కె.కోటపాడు :** మండలంలోని గొండుపాలెంలో రా కదలిరా బహిరంగ సభకు విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు గోపాల మిత్రులు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాల మిత్రుల రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్డీఎస్.అప్పారావు మాట్లాడుతూ రూ.16వేలు వేతనం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి నేటికీ అమలు చేయలేదని తెలిపారు. 23 సంవత్సరాల నుంచి 2800 మంది గోపాల్ మిత్రులు పని చేస్తున్నారన్నారు. నూతనంగా ఏహెచ్‌ఏలుగా నియమించి వారికి నెలకు రూ.30 వేలు ఇస్తుండగా, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోగా తమకు కేవలం రూ.6500 మాత్రమే వేతనం ఇస్తున్నారని తెలిపారు. 2018 మార్చిలో జీవో నెంబర్ 48ను అమలు చేయాలని కోరారు.

ద్విచక్ర వాహనాలపై వస్తున్న కార్యకర్తలు

# తరలివెళ్లిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి- అనకాపల్లి

జిల్లాలోని కె.కోటపాడు మండలం గొండుపాలెంలో సోమవారం జరిగిన టిడిపి రా కదిలిరా చంద్రబాబు బహిరంగ సభకు ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయం నుండి 10 బస్సులు, 20 టాటా వ్యాన్‌లు, 20 కార్లు, 100 మోటారు వాహనాల్లో టిడిపి శ్రేణులు తరలివెళ్లాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, కోట్ని రామకృష్ణ, మల్ల గణేష్, కుప్పిలి జగన్, పలువురు నాయకులు పాల్గొన్నారు. టిడిపి ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తరలివెళ్లారు.

**సబ్బవరం :** చంద్రబాబు బహిరంగ సభకు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పెందుర్తి నియోజకవర్గం పరిధి పెందుర్తి, పరవాడ, సబ్బవరం, పెదగంట్యాడ మండలాల నుండి టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా కారులు, బైకులపై తరలి వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గండి రవికుమార్, మిడతాడ మహాలక్ష్మినాయుడు, భరణికాన సాయినాథరావు, గండి దేముడు, కోటాన అప్పారావు, గండి ముత్యాలనాయుడు, పిబివిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**కశింకోట :** టిడిపి బహిరంగ సభకు కశింకోట మండల నుండి కారులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, నాయకులు పెంటకోట రాము, కాండ్రెగులు సతీష్, పంచదార సూరిబాబు, తాకాసి కృష్ణ, కలగ సోమేశ్వరరావు, నైనంశెట్టి రమణరావు, ఉల్లింగల రమేష్, సిదిరెడ్డి సూర్య నారాయణ పాల్గొన్నారు.

**బుచ్చయ్యపేట :** చంద్రబాబు బహిరంగ సభకు మండలంలో గల పలు గ్రామాల నుండి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, బొలెరో వాహనాల్లో ప్రతి గ్రామం నుండి వందలాది టిడిపి కార్యకర్తలు తరలి వెళ్లారు.

**చోడవరం :** టిడిపి బహిరంగ సభకు చోడవరం మండలంలో పలు గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. స్థానిక శివాలయం వద్ద తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మల్లు నాయుడు టిడిపి జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యకర్తలు ఆటోలు, బైకులు వివిధ వాహనాలపై వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి నాయకులెఉ బొడ్డేటి నాగ గంగాధర్, దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ ఎంపీపీ జి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

సబ్బవరం నుంచి బయలు దేరిన టిడిపి నాయకులు

**నక్కపల్లి :** మాడుగుల నియోజకవర్గం కోటపాడు మండలంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తలపెట్టిన రా కదిలి రా బహిరంగ సభకు టిడిపి శ్రేణులు సోమవారం తరలి వెళ్లారు. నక్కపల్లిలో క్రిష్ టౌన్ షిప్ వద్ద తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పార్టీ జెండాని ఊపి నియోజవర్గ పార్టీ శ్రేణులతో కలిసి కారులలో సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ మండల శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, జన సైనికులు తరలి వెళ్లారు.

**రోలుగుంట :** రా కదలిరా సభకు మండలంలోని టీడీపీ నాయకులు తరలివెళ్లారు. ఆటోలు, బైక్‌లు, వ్యాన్‌లపై వేలాది మంది వెళ్లారు. రోలుగుంట ఎంపిటిసి సుర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బైకులతో ర్యాలీగా వెళ్లారు.

## కలెక్టరేట్ స్పందనకు 380 అర్జీలు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి కలెక్టరేట్‌లో సోమవారం నిరంహించిన స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. వీటిని ప్రజల నుండి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డిఆర్‌ఓ బి.దయానిధి, డిఆర్డిఏ పిడి శచీదేవి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీజీదారునకు తెలియజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు.

**ఎస్‌పి కార్యాలయంలో...**

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఎస్‌పి మురళీకృష్ణ ఆదేశించారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు ఎస్పీ పి.సత్యనారాయణ రావు, ఎస్సై కె.సావిత్రి పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో సమస్యలను లేవనెత్తిన ఎంపీ

**ప్రజాశక్తి-అనకాపల్లి :** పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా సోమవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బీవీ సత్యవతి జిల్లాకు చెందిన సమస్యలను లేవనెత్తారు. ప్రధానంగా స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిని... స్వల్పకాలిక శిక్షణ పర్యావరణ వ్యవస్థకు శిక్షకులుగా పిడబ్ల్యుడి (వైకల్యాలున్న వ్యక్తులు) నిపుణుల సమూహాన్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన ప్రాజెక్ట్ లక్ష్యాలపై ప్రశ్నించారు. పిడబ్ల్యుడి నిపుణులను శిక్షకులుగా గుర్తించడం, శిక్షణ ఇవ్వడం, ధ్రువీకరించడంలో ఎస్సీ పిడబ్ల్యుడి ఏదైనా పాత్ర పోషిస్తుందా అని అడిగారు. పిడబ్ల్యుడి శిక్షకుల ధ్రువీకరణ, అంచనా కోసం ప్రమాణాలు, కాంపోజిట్ రీజినల్ సెంటర్ లక్నోలో నమోదు చేసుకున్న, శిక్షణ పొందిన శిక్షకుల సంఖ్య వివరాలను అడిగారు. దీనిపై మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ బదులిస్తూ సంబంధిత వివరాలను తెలియజేశారు.

## ఉపాధి అవకాశాలపై అవగాహన

ప్రజాశక్తి అచ్యుతాపురం

జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలపై అచ్యుతాపురం మండల కేంద్రంలోని అచ్యుత, కైట్స్ కళాశాలల్లో విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ కౌన్సిలింగ్‌పై వివరించారు. నిత్యం ప్రతి విద్యార్థి కరెంట్ అఫైర్స్ పైన దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కైట్స్ కళాశాల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రిన్సిపాల్ ఏ.సన్యాసిరావు, అచ్యుతా కళాశాల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు, ప్రిన్సిపాల్ రాజన్న సత్యనారాయణ, సూపరింటెండెంట్ ఎంఎన్‌వి సన్యాసిరావు, రిసోర్స్ పర్సన్ సిపి బాబు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మృతి చెందిన వసతి గృహ..

# విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

## -ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

నినాదాలు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:**గొలుగొండ మండలం జోగుంపేట ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థి దావీద్ కుటుంబానికి న్యాయం చేయాలని సోమవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వద్ద ఎస్ఎఫ్ఐ, నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బాధిత విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు నినాదాలు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో, ఆర్డీవో జయరాం స్పందించి పలు హామీలు ఇచ్చారు. తక్షణమే 2లక్షల చెల్లింపు, వార్డెన్ సస్పెండ్, కుటుంబానికి భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సిఎం రిలీఫ్ ఫండ్ అమలుకు హామీ ఇవ్వడంతో నాయకులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ మాట్లాడుతూ, కరెంట్ వైర్లు మరమ్మత్తులకు గురైనా వార్డెన్ పట్టించుకోక పోవడంతోనే విద్యార్థి మృతి చెందాడన్నారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపి వార్డెన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థి కుటుంబానికి 50లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాన్‌షెడ్యూల్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.గోవిందరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ ప్రసాద్, డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్, డివిజన్ సభ్యులు జ్ఞానేష్, దుర్గ, జయకృష్ణ, మణికంఠ, తేజ, కోటి, కుశ, బిఎస్పీ నాయకులు బొట్టా నాగరాజు, కె.గంగాధర్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, ఎఎస్ఎఫ్ఐ, ఎవైఎఫ్ఐ జి.వణేంద్ర, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

## 10న సాధన సంకల్ప సభ

**ప్రజాశక్తి-గొలుగొండ:**పాయకరావుపేటలో ఈ నెల 10వ తేదీన జరిగే దళితవాడ పంచాయతీ సాధన సంకల్ప సభను జయప్రదం చేయాలంటూ వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు, ఏయల్ పురం సర్పంచ్ లోచల సుజాత కోరారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు, దళిత సేవ పరిరక్షణ (డీ యస్ పి)జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జోగుంపేటలో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎయిమ్స్ వ్యవస్థాపకులు పీవీ సునీల్ కుమార్ చేస్తున్న ఈ దళిత వాడ పంచాయతీ సాధన సంకల్ప సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, నాయకులు జువ్వల దేముడు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దళిత నేతలు

## ఇళ్ల స్థలం మంజూరుకు వినతి

**ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:**జగనన్న కాలనీలో ఇళ్ల స్థలం మంజూరు చేయాలని నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ పంచాయతీ నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళలు సోమవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ, అర్హులైనప్పటికీ పేద దళితులైన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. అధికార రాజకీయ వివక్షత కారణంగా అధికారులు తీవ్ర అన్యాయం చేశారన్నారు. గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేసి దరఖాస్తు చేసి అర్హులైన వారందరికి జగనన్న ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న లబ్ధిదారులు

## జగనన్న గృహాలకు రిజిస్ట్రేషన్లు

**ప్రజాశక్తి-నక్కపల్లి:**జగనన్న గృహ లబ్ధిదారులకు ప్రభుత్వం భూ హక్కు కల్పిస్తూ చేపడుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. మండలంలోని 2754 మంది జగనన్న గృహాల లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇళ్లకు హక్కు పత్రాలు ఇచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.మండలంలోని పలు సచివాలయాల వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, డిజిటల్ అసిస్టెంట్లు రిజిస్ట్రేషన్ల పనిలో నిమగ్నమయ్యారు.గ్రామాల్లో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసేందుకు గాను సర్వర్ సాంకేతిక లోపం తలెత్తడంతో మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కంప్యూటర్లు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్లు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో కార్యాలయాలకు చేరుకుని రిజిస్ట్రేషన్లు చేయించు కుంటున్నారు. సోమవారం నాటికి సుమారుగా 800 మందికి రిజిస్ట్రేషన్లు చేశారు .

చేపల చెరువులతో పంటలు నష్టపోతున్న..

# బాధిత రైతులకు న్యాయం చేయాలి

చెరువు ప్రాంతాలను పరిశీలిస్తున్న అప్పలరాజు, నాయకులు

**ప్రజాశక్తి-ఎస్.రాయవరం:**మండలంలోని ఉప్పరాపల్లి, చినఉప్పలం రెవెన్యూ పరిధిలోని చేపల చెరువుల్లోని ఉప్పు నీరుతో పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆయా ప్రాంతాల్లో పర్యటించి మాట్లాడుతూ, ఈ చెరువుల నుంచి పంట పొలాల్లోకి ఉప్పు నీరు రావడంతో పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు..ఈ విషయాన్ని చేపల చెరువుల యాజమాన్య దృష్టికి అనేక పర్యాయాలు తీసుకొని వెళ్ళినా పట్టించుకోలేదన్నారు. ఈ చెరువులతో రైతులు గత ఏడు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టి కంపెనీ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ అధికారులు ఈ చెరువుల పై సమగ్ర సర్వే చేసి, ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్, రైతులు పి.సూర్య నాగేశ్వరరావు, జి.సూరిబాబు, పి.అప్పారావు, ఎ.బాబూజీ, పి.గోవింద్,పి.దివాణం, పి.వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ యువతి మృతి

**ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ :** స్థానిక శారదా నగర్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మాధురి సోమవారం తెల్లవారుజామున విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు టౌన్ ఎస్సై సుధాకర్ వెల్లడించారు. ప్రియుడు శేఖర్ తన కుమార్తెపై విష ప్రయోగం చేశాడని మృతురాలి తల్లి అమ్మాజీ ఫిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాధురి మరణించ చడంతో ఆమె కుటుంబంలో విషాదం నెలకొంది. నర్సీపట్నానికి చెందిన మాధురి (26), నాతవరం మండలం వెన్నలపాలేనికి చెందిన వాసిరెడ్డి చంద్రశేఖర్ హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడంతో వీరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఆరేళ్ళుగా ప్రేమించుకుంటున్న వీరు వారం రోజుల క్రితం విశాఖకు వచ్చారు. ఈ క్రమంలో వారి మధ్య పెళ్లి ప్రస్తావన రావడంతో మాధురిని వదిలించు కోవాలన్న ఉద్దేశ్యంతో ప్రియుడు శేఖర్ విశాఖపట్నం హెూటల్లోనే విష ప్రయోగం చేసి అర్ధరాత్రి వేళ ఇంటికి తీసుకొచ్చి వదిలేశాడని మృతురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొంది. విష ప్రయోగంతో అనారోగ్యానికి గురైన మాధురిని కుటుంబ సభ్యులు విశాఖపట్నం ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యసేవలు అందించారు. ఆరోగ్యం విషమించడంతో ఆమె మృత్యువాత పడిందని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ వెల్లడించారు.

## ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా జాన్ లింకన్

**ప్రజాశక్తి -మాకవరపాలెం:**మాకవరపాలెం ఇన్ఛార్జ్ ఎంపిడిఒగా జాన్ లింకన్ బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం ఎంపిడిఒగా పనిచేస్తున్న ఈయనకు మాకవరపాలెం ఎంపిడిఒగా ఇంఛార్జ్ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. జాన్ లింకన్‌కు ఆయా పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

పశువును పరీక్షిస్తున్న వైద్యాధికారి

## పశు బీమా పథకం పునరుద్ధరణ

**ప్రజాశక్తి-రోలుగుంట:**ప్రీమియంలో 80 శాతం రాయితీతో పాడి పశువులు, దుక్కిటెడ్లు, గొర్రెలు, మేకలకు మూడు సంవత్సరాల పాటు భీమా సదుపాయం కల్పనకు ఉద్దేశించిన వైయస్సార్ పశు బీమా పథకం తిరిగి అమలులోకి వచ్చిందని రోలుగుంట పశువైద్యాధికారి సూకేశ్వర్ రావు తెలిపారు. ఈ పథకం కింద కేవలం రూ.400లతో రైతులు తమ పశువులకు మూడు సంవత్సరాల పాటు ఇన్సూరెన్స్ చేయించు కోవచ్చునన్నారు. రోలుగుంటలో రిజిస్ట్రేషన్ మొదలైందని, పశు వైద్య సహాయకులు చేస్తున్నారన్నారు. ఆసక్తిగల రైతులు రైతు భరోసా కేంద్రాలు లేదా పశువైద్యశాలలను సంప్రదించాలని సూచించారు.

స్మారక సమాధుల వద్ద విద్యార్థులు

## అల్లూరి స్మారక ప్రాంతాల సందర్శన

**ప్రజాశక్తి-గొలుగొండ:** కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్కు, నర్సీపట్నంలో సమాధులను రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఉపాధ్యక్షురాలు, తుని మండలం డి.పోలవరం ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాడపల్లి వెంకటరమణమ్మ ఆధ్వర్యాన విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా వాడపల్లి వెంకటరమణమ్మ పార్కులో ఉన్న అల్లూరి, గిరిజన యోధుడు గంటం దొర సమాధులకు నివాళులు అర్పించారు. నర్సీపట్నంలో ఉన్న కవర్డ్, హైటర్ సమాధులను చూపించి, వారి చరిత్రను విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## సారా విక్రయిస్తే చర్యలు

**ప్రజాశక్తి- చింతపల్లి:**మండలంలో పిసిరి మామిడిలో నాటు సారా తాగి చనిపోయారనే సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ సిఐ వై.రాజు గ్రామంలో పర్యటించారు. పెద్దలు, మహిళలను ఘటనపై అడిగి తెలుసుకున్నారు. మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సిఐ సూచించారు. నాటు సారా, మత్తు పానీయాలు అమ్మితే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న త్రిమూర్తులు

## ఆకట్టుకున్న జెవివి సైన్స్ కళాజాతా

ప్రజాశక్తి -నక్కపల్లి:స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కళాజాతా ఎంతగానో ఆకట్టుకుంది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు మాట్లాడుతూ, సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలన్నారు. రాతియుగం నుండి రాకెట్ యుగం వరకూ మార్పులకు కారణం సైన్సే అన్నారు. మానవ జీవిత విధానాన్ని దినదినాభివృద్ధి చేస్తుందీ శాస్త్రీయ దృక్పధమని, మరింతగా శాస్త్రీయత పెరగాలంటే కావాల్సింది సైన్స్ తప్ప మరొకటి కాదన్నారు. మూఢనమ్మకాల నుండి బయటపడాలన్నారు.కళా యాత్ర టీం లీడర్స్ పీటర్ బంగారాజు బృందం ఆధ్వర్యంలో చైతన్యవంతమైన పాటలు, మ్యాజిక్ షో విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సైన్స్ కళాజాత విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని హెచ్ఎం రాణి లలిత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాయాత్ర కన్వీనర్ జి.మురళీధర్, మెజీషియన్ సి.హెచ్. శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని వరప్రసాద్ పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న బాధితులు

## కోళ్ల ఫారం బాధితుల నిరసన

ప్రజాశక్తి -కొత్తకోట:కొత్తకోటలో ఎస్సి కోళ్ల ఫారం లబ్ధిదారులకు తక్షణం న్యాయం చేయాలని ఈ నెల 15 నుంచి దళిత బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు తెలిపారు. సోమవారం కొత్తకోటలో కోళ్ళ ఫారం వద్ద లబ్ధిదారులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, గత 40 ఏళ్ల కిందట స్థానిక ఎస్సి లబ్ధిదారులకు జీవనం కోసం కోళ్ల పెంపకం పథకం చేపట్టారని తెలిపారు. కొంత కాలం కొనసాగిన తర్వాత నష్టాలు రావడంతో మూత పడ్డాయని, అప్పటి నుంచి మరో మార్గం లేక కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. వారికే కేటాయించిన స్థలాలకు పట్టాలు మంజూరు చేయకుండా పాలకులు తిప్పు తున్నారని ఆరోపించారు. లబ్ధిదారులకు పట్టాలు ఇస్తామని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ, రావికమతం తహసీల్దార్ హామీ ఇచ్చిన మాట తప్పారని పేర్కొన్నారు. వారం లోగా ఇచ్చిన హామీ ని అమలు చేయకుంటే ఈ నెల 15 నుంచి కొత్తకోట పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో నిరధిక నిరసన చేపడతామని రాజు స్పష్టం చేశారు.

## మెడికల్ రిప్స్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 9, 10, 11 తేదీలలో విజయవాడలో జరిగే మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయాలని ఎపిఎంఎస్ఆర్‌యు విశాఖ జిల్లా కార్యదర్శి ఒ.చంద్రశేఖర్ కోరారు. సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు కూడా అక్కడే ఈ నెల 7, 8, 9 తేదీలలో జరుగుతాయన్నారు. మందుల ధరల తగ్గించాలని, నకిలీ, నాసిరకం మందులను అరికట్టాలని, నల్లబజారులో మందుల అమ్మకాలు ఆపాలని తాము కోరుతున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో మెడిసిన్ సెల్లింగ్ ఆపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ జాతీయ నాయకులు స్రవంత్, జిల్లా అధ్యక్షులు పి.వి.సుధాకర్, నాయకులు మహేష్, సన్యాసిరావు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు**

ప్రజాశక్తి -చీడికాడ :ప్రజల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని తురువోలు గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను బూడి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేశారని కొనియాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం జైతువరం గ్రామంలో హెల్త్ క్లినిక్, రైతు భరోసా, సచివాలయం భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ జడ్పిటిసి శారద వరలక్ష్మి, పార్టీ కన్వీనర్ రాజబాబు, సర్పంచ్ అప్పారావు, ఉప సర్పంచ్ పిటి బాబు, పంచాయతీ కార్యదర్శి గోపి, సర్పంచ్ కోడూరు లక్ష్మి, ఉప సర్పంచ్ చైతన్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూడి ముత్యాలనాయుడు

# ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించే వారికే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓటు అని యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్ తెలిపారు. సోమవారం సాయంత్రం సంఘం జిల్లా కార్యాలయంలో ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగిగా జీవితకాలం సేవలు అందించి పదవీ విరమణ అనంతర భవిష్యత్తు భద్రత కోసం పోరాడి సాధించుకున్న పెన్షన్‌ను నేటి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రద్దు చేసి సిపిఎస్, జిపిఎస్ అంటూ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాడాన అప్పారావు, జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, జిల్లా సహాధ్యక్షులు రొంగలి ఉమా, కోశాధికారి కె.రాంబాబు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రియాజ్ అహ్మద్, నాయకులు ఎం.రవిబాబు, బి.జనార్ధన్, ఎన్.సూరిబాబు, ఎమ్.రామకృష్ణ, వి.రాంబాబు, ఇ.సత్యనారాయణ, అప్పలరాము, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-డిఆర్‌ఒకు ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ వినతి**

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన యూనియన్ నాయకులు డిఆర్ఒ మోహన్ కుమార్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, సత్యారావు మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న సమస్యలను పరిష్కరించాలని, పీస్ రేట్ విధానం రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఉద్యమ కార్యాచరణను వివరించారు. ఈ నెల 8న అన్ని సర్కిల్ ఆఫీస్‌ల వద్ద ధర్నాలు, 12న విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్, సత్యారావు

# పోలింగ్ బూత్‌లు కొనసాగించాలి

**శారదానగర్ కేంద్రంలోనే**

**-ఆర్‌డిఒకు వినతి**

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీలోని శారద నగర్‌లోనే ఐదు పోలింగ్ బూత్‌లను ఉంచాలని మాజీ వార్డు సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) ఆధ్వర్యంలో సోమవారం స్పందనలో ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పట్టణంలోని శారదా స్కూల్లో 141, 142, 143 ,144, 145 పోలింగ్ బూతులు ఉండేవన్నారు. శారద స్కూల్ భవనాలు కూల్చి వేయడంతో ఆ పోలింగ్ బూతులను శాంతినగర్‌లో ఉన్న డాన్‌బోస్కో స్కూలుకు మార్చారని తెలిపారు. దీంతో శారద నగర్‌లో ఉన్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించేందుకు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఈ పోలింగ్ స్టేషన్లను శారదానగర్‌లోని ప్రతిభ స్కూల్, నలంద, వికాస్ స్కూల్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఐదు బూతుల్లోని ఓటర్లు దాదాపు 3800 మంది ఉండగా వీరందరూ కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లా శ్రీనివాసరావు, పూడి చంద్రశేఖర్, కుసిరెడ్డి రాము, గండెన్ దేవుళ్లు, గుంటపల్లి కిరణ్, నార్గాన రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

## వినాయక ఏజెన్సీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్: గాజువాక ఆటోనగర్ లోని పార్లే బిస్కెట్ కంపెనీలో వినాయక ఏజెన్సీస్ యాజమాన్యం లోకల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్‌ను ఉల్లంఘించిందని, దీనిపై తక్షణం తగు చర్యలు తీసుకోవాలని విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో కలెక్టర్‌కు ఈ మేరకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదరు యాజమాన్యం ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి పోటీ కార్మికులను తెచ్చి సానిక కార్మికుల ఉపాధికి భంగం కలిగిస్తోందన్నారు. కార్మికుల మధ్య ఘర్షణ సృష్టించి, తద్వారా శ్రమ దోపిడీకి పాల్పడుతోందన్నారు. ఇటువంటి పద్ధతులను పాటించటం వల్ల కార్మికులు ఆందోళనలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.